ఖుర్‌ఆన్, మన ఆఖరి ప్రవక్త, వారి అనుచరుల మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవ సందేశం)

Volume 2 Issue 3 & 4 March & April 2014

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్, ఇదారా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదు

మెంబర్ షిప్ వివరాలు

సంచిక వెల: 20/- సంవత్సర రుసుము: 200/-

బ్యాంకు ఎకౌంట్ పేరు: MOHD ABDUL QAVI

బ్యాంకు ఎకౌంట్ నెంబరు: 035210011034204

బ్యాంకు పేరుద బ్రాంచి: ANDHRA BANK, MALAPET BRANCH

మెంబర్ షిప్ రుసుమును మనీ ఆర్డరు చేయదలచిన వారు ఈ అడ్రసుకు పంపించగలరు

Paigam e Hidayath, C/o. Idara Ashraful Uloom, 17-1-391/2/A, Khaja Bagh, Saidabad, Hyderabad-59. Phone: 040-24070681, 7702234385

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్‌లైన ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అ ష్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్ హైదరాబాద్ తరుపున ప్రవేశ పెడుతున్నాను.

Published at 17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad-500059
Phone: 040-24070681, Fax: 040-24071131, Cell: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయ సూచిక

1. ఖుర్‌ఆన్ ప్రవచనాలు	ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్ (దామత్)	5
2. జీవిత చరిత్ర	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	10
3. కాదియానియత్–2	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	14
4. అకాయిదె ఇస్లాం (తెలుగు)	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	18
5. గునాహ్–3	ఇమామ్ షంసుద్దీన్ ముహమ్మద్ అజ్ జహబీ (రెహ్)	22
6. ఇస్లామీ చరిత్ర–11		26
7. పెళ్ళి–ఇస్లామీ పరిభాషలో 2.2	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	28
8. దర్సె ఖుర్‌ఆన్	ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్ (దామత్)	31
9. దర్సె హదీస్	ముఫ్తీ షోయబుల్లాహ్ ఖాన్ మిఫ్తాహీ	35
10. జికిరె హబీబ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	38
11. షాదీ–1.1	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	43
12. ఔలాద్ కీ తర్బియత్	ముఫ్తీ ఎహ్మద్ అలీ ఖాస్మీ	52
13. అకాయిదె ఇస్లాం (ఉర్దూ)	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	57
14. ముసల్మాన్ కీ మౌజూదా హాలాత్	ముఫ్తీ సులైమాన్ మజాహిరీ	58
15. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వైద్య జ్ఞానం		**9**

ఉత్తర ప్రత్యుత్తరాల కోసం సంప్రదించండి

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17–1–391/2/79/అ, ఖాజా బాగ్ కాలనీ, సయీదా–బాద్, హైదరాబాదు–500059.

ఫోను: 040–24070681, 7702234385

నోటు: ఇస్లామ్ మతానికి సంబంధించి ఎటువంటి సందేహాలకైననూ మరియు మన జీ–వితానికి సంబంధించిన విషయాల పై సందేహాలనూ రాత పూర్వకంగానైనా లేక ఫో–ను ద్వారానైనా అడగవచ్చు. మీరు కోరిన దాని బట్టి జవాబులను పత్రికలో ప్రచురించ–బడతాయి లేక మీరు కోరితే ఫోనులోనే సందేహాలను నివృత్తి చేయబడతాయి. ఫోను నెంబర్లు: 9030557865, 9848097866, 7702234385

ఖుర్ఆన్ ప్రవచనాలు

ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్ దామత్‌బరకాతుహుమ్

సూరతుల్ గాషియహ్ سُورَةُ الغَاشِيَة

ఈ సూరహ్ మక్కీ అంటే మక్కా నగరములో అవతరించింది. ఖుర్ఆన్ వరుస క్రమం ప్రకారము 88వది. ఇందులో 26 ఆయత్‌లు మరియు 1 రుకూ ఉన్నాయి.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్. بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు మరియు అత్యంత దయామయుడైన అల్లాహ్ పేరుతో మొదలు–పెడుతున్నాను.

هَلْ اَتٰىكَ حَدِيْثُ الْغَاشِيَةِ ۝١

1. హల్ అతాక హదీసుల్ గాషియహ్. అందరిపై ముంచెత్తే సంఘటన (అంటే ప్రళయం) యొక్క వార్త మీ వరకు వచ్చిందా?

(1) పైన పేర్కొన్న విషయం “గాషియహ్” యొక్క అర్థము. ఇందువల్లే ఈ సూరత్‌కు “గాషియహ్” అన్న పేరు ఇవ్వబడినది.

وُجُوْهٌ يَّوْمَئِذٍ خَاشِعَةٌ ۝٢

2. వుజూహున్ఌ యౌమయిజిన్ ఖాషియహ్, ఆ రోజు చాలా ముఖాలు దిగాలుగా ఉంటాయి,

عَامِلَةٌ نَّاصِبَةٌ ۝٣

3. ఆమిలతున్ఌ నాసిబహ్. కష్టాన్ని అనుభవిస్తూ, అలసిపోయి (దిగాలుగా ఉంటాయి).

تَصْلٰى نَارًا حَامِيَةً ۝٤

4. తస్‌లా నారన్ హామియహ్. వారు దహించుకుపోయే అగ్నిలోనికి ప్రవేశిస్తారు (ప్రవేశించబడుతారు)

تُسْقٰى مِنْ عَيْنٍ اٰنِيَةٍ ۝٥

5. తుస్‌కా మిన్ ఐనిన్ ఆనియహ్. వారికి మరుగుతున్న నీటి బుగ్గల నుండి నీరు త్రాగించబడుతుంది.

لَيْسَ لَهُمْ طَعَامٌ إِلَّا مِنْ ضَرِيعٍ ۝٦

6. **లైస లహుమ్ తొఆమున్ ఇల్లా మిన్ జరీత్.** వారి కొరకు ఒక ముళ్ళ చెటు తప్ప తినడానికి ఏమి ఉండవు.

لَّا يُسْمِنُ وَلَا يُغْنِي مِن جُوعٍ ۝٧

7. **లా యుస్మిను వలా యుగ్నీ మిన్ జూత్.** అది(ఆ చెట్టు), ఒళ్ళును పెంచదు మరియు ఆకలిని తీర్చదు.

وُجُوهٌ يَوْمَئِذٍ نَّاعِمَةٌ ۝٨

8. **వుజూహుయ్మ యౌమిజిన్ నాఇమహ్.** ఆ రోజు చాలా ముఖాలు తాజాగా ఉంటాయి

لِّسَعْيِهَا رَاضِيَةٌ ۝٩

9. **లిసత్యిహా రాజియహ్ .** (ఇహలోకంలో) తాము చేసిన (మంచి) పనుల వల్ల సంతృప్తితో ఉంటారు.

فِي جَنَّةٍ عَالِيَةٍ ۝١٠

10. **ఫీ జన్నతిన్ ఆలియహ్.** అత్యున్నతమైన స్వర్గంలో ఉంటారు.

لَّا تَسْمَعُ فِيهَا لَاغِيَةً ۝١١

11. **లా తస్మఉ ఫీహా లాగియహ్.** అందులో (స్వర్గంలో) ఎటువంటి పనికి రాని మాట వినరు.

فِيهَا عَيْنٌ جَارِيَةٌ ۝١٢

12. **ఫీహా ఐనున్మ జారియహ్.** ఆ స్వర్గంలో,ప్రవహించే సెలయేళ్ళు ఉంటాయి.

فِيهَا سُرُرٌ مَّرْفُوعَةٌ ۝١٣

13. **ఫీహా సురురుమ్మ మర్ఫూఅహ్.** అందులో (స్వర్గంలో) ఎత్తైన ఆసనాలు ఉంటాయి,

وَأَكْوَابٌ مَّوْضُوعَةٌ ۝١٤

14. **వ అక్వాబుమ్మ మౌజూఅహ్.** మరియు ముందు (తయారుగా) ఉంచబడిన గ్లాసులు (మత్తు పానీయాల కొరకు ఉపయోగించేవి),

وَنَمَارِقُ مَصْفُوفَةٌ ۝١٥

15. **వనమారికు మస్ఫూఫహ్.** మరియు వరుసగా అమర్చిన ఉంచిన దిండ్లు,

وَزَرَابِيُّ مَبْثُوثَةٌ ۝١٦

16. వ జరాబియ్యు మబ్‌సూసహ్. మరియు పరిచి ఉంచిన తివాచీలు!

أَفَلَا يَنظُرُونَ إِلَى الْإِبِلِ كَيْفَ خُلِقَتْ ﴿١٧﴾

17. అఫలా యన్‌చజ్‌రూన ఇలల్ ఇబిలి కైఫ ఖులిక్‌త్. ఐతే, ఒంటెలను ఎలా సృష్టించామో వీరు గమనించలేదా? (2)

(2) అరబ్‌కి చెందనివారు మామూలుగా ఎడారులలో ఒంటెలపై ప్రయాణం చేసేవారు. మరియు ఒంటెల సృష్టిలో ఉన్న అద్భుతమైన విషయాల గురించి వారికి తెలుసు.అంతేకా –క, ఒంటెల పై ఎక్కి వారు ప్రయాణం చేస్తూ ఉంటే వారికి ముందుగా ఉన్న ఎత్తు పల్లా –లు, ఆకాశం, నేల మరియు కొండలు అన్నీ కనపడేవి.

ఇదంతా వివరిస్తూ అల్లాహ్ ఇలా పేర్కొంటున్నారు, 'ఓ మానవులారా! మీరు మీ ఎదురుగా ఉన్న వాటిని గమనిస్తే అర్థమౌతుంది. ఇలాంటి అద్భుత సృష్టిని సృష్టించిన ఆ సృష్టికర్తకు తన దైవత్వంలో ఇంకొకరి తోడు అవసరం లేదన్న విషయం స్పష్టంగా అర్థమౌ –తుంది.'

ఇటువంటి అద్భుతమైన సృష్టిని సృష్టించగలిగిన శక్తి సామర్థ్యాలు కలిగిన అల్లాహ్, కచ్చితంగా – మనిషి ఒకసారి చనిపోయిన తరువాత మరొక సారి వారికి జీవం ప్రసాది –ంచి తిరిగి సృష్టించగల శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నాడు మిరియు ఇంకా వారి నుండి ఇ –హ లోకంలో చేసిన పనుల గురించి ఆరా చేసే శక్తి సామర్థ్యాలు కూడా కలిగి ఉన్నాడు. ఈ బ్రహ్మాండాన్ని మరియు వాటిలోని లోకాలను అల్లాహ్ తాలా ఎటువంటి ఉద్దేశ్యం లే –కుండా సృష్టించలేదు. పుణ్యాత్ములకు వారు చేసిన మంచి పనులకు బదులుగా తగిన బ –హుమతి ఇవ్వడానికి మరియు చెడ్డవారికి తాము చేసిన చెడు పనులకు(పాపలకు) బదు –లుగా శిక్షించాలన్న ఉద్దేశ్యంతోనే సృష్టించారు.

وَإِلَى السَّمَاءِ كَيْفَ رُفِعَتْ ﴿١٨﴾

18. వ ఇలస్ సమాఇ కైఫ రుఫిఅత్. ఇంకా ఆకాశానికి ఎలా పైకి లేపాడో (గమనించలేదా)?

وَإِلَى الْجِبَالِ كَيْفَ نُصِبَتْ ﴿١٩﴾

19. **వ ఇలల్ జిబాలి కైఫ నుసిబత్.** మరియు కొండలను ఎలా పాతి పెట్టారో (గమనించలేదా)?

وَإِلَى الْأَرْضِ كَيْفَ سُطِحَتْ ۝

20. **వ ఇలల్ అర్జి కైఫ సుతిహత్.** మరియు భూమిని ఎలా (చాపలా) పరిచారో (గమనించలేదా)?

فَذَكِّرْ إِنَّمَا أَنْتَ مُذَكِّرٌ ۝

21. **ఫ జక్కిర్. ఇన్నమా అన్ంత ముజక్కిర్.** (ఓ ప్రవక్తా!) మీరు హితము భోదిస్తూ ఉండండి. మీరు హితము భోదించేవారు మాత్రమే.

لَسْتَ عَلَيْهِمْ بِمُصَيْطِرٍ ۝

22. **లస్త అలైహిమ్ బిముసైతిర్.** మిమ్మల్ని,వారిని బలవంత చేయడానికి పంపలేదు. (3)

(3) ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి అవిశ్వాసుల చర్యల–తో చాలా భాద కలిగేది. ఎంతగా భోదించినా అర్ధం చేసుకోకుండా వారి ధర్మం పైనే కొ –నసాగేవారు. అలా కలిగిన భాదకు ఉపసమనంగా, అల్లాహ్, ఈ పై ఆయత్‌లను అవత –రింపజేసి 'మీ పని చెప్పడం వరకే. వారు విశ్వసించారా లేదా మరియు వారు ముస్లిము –లు అయ్యారా లేదా అన్న భాద్యత మీ పైన లేదు' అని ఓదార్చారు. ఇక్కడ భోదనలు మ –రియు తబ్లీగ్ చేసే వారి కొరకు ఒక నియమం చెప్పబడి ఉంది. 'మంచిని భోదించడం మరియు అర్ధమయ్యేలా వివరించడం వరకే ఒకరి కర్తవ్యం. అవతలి వారి పై వాటిని బల –వంతంగా రుద్దడం లేక ఫలానా మంచి పని చేయమని బలవంత పెట్టడం వంటివి చే–యకూడదు.

إِلَّا مَنْ تَوَلَّىٰ وَكَفَرَ ۝

23. **ఇల్లా మన్ంత తవల్లా వకఫర్.** అవును. ఎవరైతే కనుక మాట వినరో మరియు అవిశ్వాసిగానే ఉంటారో,

فَيُعَذِّبُهُ اللَّهُ الْعَذَابَ الْأَكْبَرَ ۝

24. **ఫయుఅజ్జిబుహుల్ ల్లాహుల్ అజాబల్ అక్బర్.** అల్లాహ్ అలా చేసిన వారిని శిక్షిస్తారు.

إِنَّ إِلَيْنَا إِيَابَهُمْ ۝

25. **ఇన్న ఇలైనా ఇయాబహుమ్.** కచ్చితంగా నమ్ము. వారందరూ(ఏనాటికైనా) మా వద్దకే తిరిగి రావలసి ఉంది.

ثُمَّ إِنَّ عَلَيْنَا حِسَابَهُمْ ۝

26. **సుమ్మ ఇన్న అలైనా హిసాబహుమ్.** మళ్ళీ, కచ్చితంగా వారి యొక్క లెక్కా పత్రం చూడవలసిన భాద్యత మా మీదే ఉంది.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వైద్య జ్ఞానం

పంటి చిగుళ్ళ నొప్పికి వైద్యం

ఒక సారి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా రజియల్లాహు అన్హు గారు ప్రవక్త సల్ల–ల్లాహు అలైహి వసల్లమ్ గారితో నోటి చిగుళ్ళ వద్ద చాలా నొప్పిగా ఉందని చెప్పారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అతణ్ణి దగ్గరగా పిలిచి నొప్పి ఉన్న చో–ట తమ చేయి పెట్టి ఈ క్రింది దుఆ 7 సార్లు చదివారు. **'అల్లాహుమ్మ అజ్‌హిబ్ అన్–హు సూఅ మాయజిదు వ ఫహ్‌షహూ బిదత్‌వతి నబియ్యికల్ ముబారకిల్ మకీని ఇన్‌ద–క్'**. అలా చేసిన వెంటనే నొప్పి తగ్గిపోయింది. (దలాయిలున్ నబువ్వ లిల్ బైహకీ; 2433)

సూరహ్ ఫాతిహా తో వైద్యం

అబ్దుల్ మలిక్ బిన్ ఉమైర్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారము ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు "సూరహ్ ఫాతిహా అన్ని అనారోగ్యాలకు మందు" అని సెలవిచ్చారు. (సునన్ దార్‌మీ: 3433)

వివరణ: అల్లామా ఇబ్నె కయ్యిమ్ రెహ్మతుల్లాహి అలైహి గారు ఇలా వివరణ ఇచ్చారు, "శ–రీరంలోని ఏ భాగంలోనైనా నొప్పి అనిపిస్తే, ఆ నొప్పి ఉన్న చోట అర చేయి పెట్టి ఏడు సార్లు సూరహ్ ఫాతిహా చదివితే, ఇన్షాఅల్లాహ్ నొప్పి తగ్గి ఉపసమనం కలుగుతుంది".

(తిబ్బె నబవీ)

మనందరి ఆఖరు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి

జీవిత చరిత్ర

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్
నాజిమ్ ఇదారా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదు

ఇస్లాం యొక్క ఆహ్వానం

రించి వివరించే విషయమై ప్రవక్తఇస్లామ్ గుసల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు రెండో సారి ప్రయత్నించారు. ఈసారి హజ్రత్ అలీ రజియల్లాహుఅన్హు గారిచే పాలు, మాంసం తెప్పించి బంధువులను భోజనానికి ఆహ్వానించారు. భోజనానికి బాబాయిలతో పాటు కుటుంబంలోని 40 మంది వచ్చారు. భోజనాల తరువాత ఇస్లాం గురించి వివరించుదామని అనుకున్నారు కాని భోజనాలు అయిన వెంటనే అబూ లహబ్ అందరినీ అక్కడ నుండి తీసుకుని వెళ్ళిపోయాడు.

ఆ తరువాతి రోజు కూడా ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు భోజనానికి ఆహ్వానించారు. తరువాత వారందరికి ఇస్లామ్ గురుంచి కొద్దిగానే వివరించారు. "మీలో ఎవరు ఇస్లాం స్వీకరించడానికి తయారుగా ఉన్నారు", అని అడగగా ఎవరూ సమాధానం చెప్పలేదు. అప్పుడు ఎవరూ సమాధనం చెప్పకపోయేసరికి హజ్రత్ అలీ రజియల్లాహుఅన్హు గారు నిలబడి, "నేను చిన్న పిల్లవాడినే. నేను ఇస్లామ్ స్వీకరించాను మరియు ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారికి ఇస్లాం వ్యపించజేయడంలో సహాయపడతాను" అని ధైర్యంగా అందరి ముందు అన్నారు.

ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారి ఆహ్వానం-ప్రజల పై ప్రభావం

ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారి బంధువులు ఒక్కరు కూడా ఆహ్వానన్ని మన్నించలేదు. దీనివల్ల ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారి మనస్సుకు చాలా బాధ కలిగింది. కానీ సామాన్యమైన ప్రజలు అడపాదడపా ఇస్లాం స్వీకరించేవారు.

ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారి గుణగణాలు, ఆయన మీద గౌరవం మక్కా

వారి గుండెల్లో ముందు నుండే పెనవేసుకు పోయాయి. ఎప్పుడైతే ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు మక్కా సందుల్లో, బాజారుల్లో ఇస్లాం యొక్క నినాదాన్ని, "లా ఇలాహ ఇల్లల్లాహ్ చెప్పు విజయం సాధిస్తారు (అల్లాహ్‌ను తప్ప పూజించటానికి అర్హత ఎవరికి లేదు అని చెప్పండి)" అని బహిరంగంగా చాటి చెప్పసాగారో, సామాన్యమైన ప్రజలు ఒక్కొక్కరిగా ఇస్లాం స్వీకరించసాగారు. చూస్తూ చూస్తూ ఇస్లామ్ పాటించేవారి సంఖ్య పెరగసాగింది. వారిలో ఎక్కువ మంది పేదవారు మరియు సామన్యులే. కాని ముఖ్యమైనవారి మరియు ధనవంతుల సంఖ్య కూడా పెరగసాగింది.

ధనవంతులు పై ప్రభావం

ఎప్పటి వరకైతే ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు ఇస్లాం యొక్క ప్రవచనాలను బహిరంగంగా చాటలేదో, మక్కా నాయకులు, విగ్రహారాధన చేసేవారు పెద్దగా పట్టించుకోలేదువాటి .కి ప్రాధాన్యత ఇవ్వలేదు కాని ఎప్పుడైతే ప్రవక్త . సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు బహిరంగంగా ఇస్లాం గురించి ప్రజలకు చెప్పసాగారో మరియు విగ్రహారాధనను బహిరంగంగా వ్యతిరేకించసాగారో అప్పటి నుండి ఖురైష్ పెద్దలు ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారిని అజాత శత్రువుగా చూడసాగారు. ప్రవక్తగారిని, ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు చేసే పనులను అన్ని విధాలా ఆపడానికి ప్రయత్నాలు చేసేవారుఅంతే కాకుండా రహస్యంగా ఆయనకు వ్యతిరేకముగా . .సమావేశాలు జరిపేవారు

ఏమీ కుదరక, ఏమి చేయాలో తెలియక చివరకు ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారికి, నాయకుడైన అబూ తాలిబ్ గారి సహాయం అందకుండా చేయాలని ఉపాయం పన్నారు రి అండ లేకపోతే ప్రవక్తఅబూ తాలిబ్‌గా .సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారిని ఏకాకిని చేసి ఆయనను బలహీనపరచాలని పన్నాగం పన్నారుఈ విషయమై ఒక . అబూ తాలిబ్ గారి ల ప్రతినిధుల బృందాన్ని మూడు సార్లునాయకుదగ్గరకు పంపించారు.

అబూ తాలిబ్ తో మొదటి కలియక

అబూ తాలిబ్ గారు ఇస్లాం స్వీకరించలేదు గానీ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లా

హుఅలైహివస్సల్లమ్ గారిని అన్ని విధాల కాపాడేవారు మరియు వెనకేసుకు వచ్చేవారు. ఈ విషయాన్ని గమనించిన మక్కా నాయకుల ప్రతినిధులు, అబూ తాలిబ్ గారి దగ్గరకు వెళ్ళి, "మీ తమ్ముడి కొడుకు విగ్రహాలను, విగ్రహారధనను తప్పు బడుతున్నాడు. మమ్మల్ని తెలివి తక్కువ వారని, మా పెద్దలు మరియు ముత్తాతలు తప్పు దారి పట్టినవారని అంటున్నాడు. మేము మీతో అభ్యర్ధన చేసేదేమిటంటే మీ తమ్ముడి కొడుకుని ఆ పనులని మానమని చెప్పండి. లేకపోతే అతనిని మాకు అప్పచెప్పండి. మేము అతనిని దారికి తెస్తాము" అని అన్నారు.

అబూ తాలిబ్ గారు వారి మాటలను ప్రశాంతంగా, ఓర్పుతో విన్నారు. వారు వెళ్ళిన తరువాత, ఆయన, ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారిని పని మానమని చెప్పలేదు మరియు ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారిని వాళ్ళకు అప్ప చెప్పలేదు.

<u>రెండో కలయిక...</u>

(ఈ కలయికలు ఒక్క పద్ధతి ప్రకారము మీ ముందు ఉంచడానికే కానీ ఇదే వరుస క్రమంలో జరిగాయని చెప్పలేము. కానీ ఈ సంఘటలన్నీ "సీరత్ ఇబ్నె హిష్షామ్" మొదలైన పుస్తకాలలో రాసి ఉన్నాయి. ఇవే కాకుండా ఇంకా చాలా సంఘటనలు ఉన్నాయి.)

మక్కా నాయకులు రెండవ సారి అబూ తాలిబ్ గారి దగ్గరకు వచ్చి ఇలా అన్నారు. "మీ కొడుకు చేసే పనులు చేయి దాటి పోతున్నాయి. అతనిని, మా విగ్రహాలను తప్పు బట్టడం ఆపమనండి. మీ యుక్క పెద్దతనం, మీ మీద ఉన్న గౌరవం అడ్డు వచ్చి మేము ఏమీ చేయలేకపోతున్నాము. కాని ఇప్పుడు మీకు చెప్పటానికి వచ్చాము. అతనిని, మా యొక్క మతాన్ని వ్యతిరేకించడం మాన మని చెప్పండి. అలాకాకపోతే మేము ఆయనని ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. ఇద్దరిలో ఎవరో ఒక్కరే మిగలడం ఖాయం." ఈ సారి వచ్చిన నాయకులను, వారిలో పెరుగుతున్న శత్రుత్వాన్ని, కళ్ళలోని కోపాన్ని చూసిన తరువాత అబూ తాలిబ్ గారు ఆలోచనలో పడ్డారు. అబూ తాలిబ్ గారు ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారిని పిలిచి జరిగిన సంఘటన మొత్తం చెప్పారు. "నా

ప్రియమైన కొడుకా! నీ మీద, నీ ముసలి బాబాయి మీద దయ చూపు. ఈ ముసలి వయస్సులో నా భుజాల మీద మోయలేని భారం మోపకు", అని అన్నారు. ఇన్ని మాటలు విన్న తరువాత ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారిలోని అభిమానం తన్నుకొచ్చి హుందాగా, "వీళ్ళు కుడి చేతిలో సూర్యుడను, ఎడమ చేతిలో చంద్రుడను పెట్టినా నేను ఎట్టి పరిస్థుతలలోనూ ఈ దైవకార్యాన్ని ఆపను. నేనన్నా చనిపోవాలి లేక ఇస్లామైనా ఆధిక్యం సాధించాలి " అని అన్నారు.

ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారి జవాబు విని అబూ తాలిబ్ గారు, "నిన్ను ఎప్పుడూ శత్రువులకు అప్పచెప్పను. నీకు ఏది మంచిది అనిపిస్తే అది చెయ్యి" అని అన్నారు. ఇది విన్న ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు తన పని మళ్ళీ మొదలుపెట్టారు.

<u>మూడో సారి...</u>

ఖురైష్ నాయకులు మూడో సారి అబూ తాలిబ్ గారి దగ్గరకు ఒక కొత్త ఉపాయంతో వచ్చారు. అబూ తాలిబ్ గారి దగ్గరకు ఒక అందమైన, తెలివైన పిల్లవాడిని తెచ్చారు. "మీకు మీ కొడుకు దూరమౌతాడని భయపడుతున్నారా? అందుకే మా విన్నపాలను పెడ చెవిన పెడుతున్నారా? దాని గురించి ఆలోచించకండి. ఈ పిల్లవాడిని ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారి బదులుగా పెట్టుకోండి మరియు ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ ను మాకు అప్పచెప్పేయండిఅని అన్నారు ".

అది విన్న అబూ తాలిబ్ గారు చాలా కోపముతో, "నేను నా పిల్లవాడిని మీకు వదిలేసి మీ పిల్లవాడిని దత్తతు తీసుకోవలా? ఇది ఎక్కడి న్యాయం? అలా జరగదు. మీ ఇష్టమొచ్చింది చేసుకోండి" అని అన్నారు .

ఖుర్ఆన్ యొక్క బోధనలు

ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా, “నీవు నీ ప్రభువుతో నీ తప్పులను (నీవు చేసిన తప్పు –లకు మరియు గునాహ్‌ల) క్షమాపణ కోరుకోండి మరియు వారి వైపునకు మరలండి.

(సూరతుల్ హూద్: 90)

కాదియానియత్

ఒక విషయ విశ్లేషణ - 2

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

ఇస్లాం మరియు కాదియానియత్ యొక్క మౌలిక విభేదాలు

3. ప్రవక్తల పరంపర ముగిసిందా?

ముస్లింల విశ్వాసమేమిటంటే 'హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వసల్లమ్ గా –రు అల్లాహ్ తరుపు నుండి పంపబడిన ఆఖరి ప్రవక్త. అంటే ఇక ప్రళయ దినాన వరకు ఏ క్రొత్త ప్రవక్తా రారు.'

మనందరి ప్రభువైన అల్లాహ్ తన దివ్య ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొన్నారు:

"మా కాన ముహమ్మదున్ అబా అహదిమ్ మిర్ రిజాలికుం వలాకిర్ రసూలల్లాహి వ ఖా –తమున్ఁ నబియ్యీన్" అంటే "(ఓ ముస్లిములారా!) ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ –సల్లమ్) మీ లోని మగవారికి ఎవరికీ తండ్రి కారు. కానీ, వారు అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు చిట్ట చివరి ప్రవక్త"

ఇంతే కాక మరెన్నో హదీసుల వెలుగులో, మన ఆఖరి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరుల మరియు ముస్లిములందరి విశ్వాసము కూడా ఇదే. అంటే హ –జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారే అల్లాహ్ యొక్క ఆఖరు ప్రవక్త అని , హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితోటే ప్రవక్తల పరంపర ముగిసిం –దని మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత ప్రళయ –ం వరకూ ఇంకెవరూ ప్రవక్తగా రారు అని విశ్వసిస్తారు. ఈ విశ్వాసంలో ప్రపంచంలోని ముస్లిముల మధ్య ఎటువంటి విభేదము లేదు.

ఇక హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారి మాటకు వస్తే, వారు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కంటే 571 సంవత్సరాల ముందే ప్రవక్తగా ఈ లోకంలోకి వచ్చి ఉన్నారు. అల్లాహ్ వారిని బ్రతికి ఉన్న స్థితిలోనే ఈ భూలోకం నుం

–డి ఆకాశానికి తీసుకువెళ్ళారు. మరల వారు త్వరలో భూలోకానికి అవతరించనున్నారు. అప్పుడు వారు దైవ ప్రవక్తగా కాకుండా మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస –ల్లమ్ గారిని ఆచరించే అనుచరునిగా ఈ లోకానికి రానున్నారు. దీని బట్టి మనకు అర్థ– మయ్యేది ఏమిటంటే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారే ఆఖరి మరి– యు చిట్టచివరి ప్రవక్త అని.

ముస్లిమ్ విశ్వాసాలకి వ్యతిరేకంగా ఖాదియానీల విశ్వాసమేటిటంటే ఇంకా ఈ లో –కంలోకి వచ్చే ప్రవక్తల పరంపర అవలేదు. దీనినే గులాం ఎహ్మద్ ఖాదియాని తన ప్రస –ంగంలో ఇలా చెప్పుకొచ్చాడు:

"ప్రవక్తలు లేకుండా మీరు ఆ దైవానుగ్రహాలను ఎలా పొందగలరు? కాబట్టి మిమ్మ –ల్ని, మీ యొక్క విశ్వాసం మరియు ప్రేమ యొక్క స్థాయికి చేర్చడానికే, అప్పుడప్పుడు దైవ ప్రవక్తలు రావడం తప్పనిసరి. వారి ద్వారానే మీరు వాటిని పొందుతారు"

(లెక్చర్ సియోల్‌కోట్ పేజీ:32)

మరో చోట తన గురించి చెప్పుకుంటూ,

"నేనేమీ కొత్త ప్రవక్తను కాను. నా కంటే ముందు ఎంతో మంది ప్రవక్తలు వచ్చారు"

(అల్ హుక్మ్ – ఏప్రిల్ 10, 1908)

అంతే కాక,

"మేము చెప్పేదేమిటంటే మేము దేవుని ప్రవక్తలము, సందేశకులము"

(అల్ హుక్మ్ – మార్చి 5, 1908)

ఇలా గులామ్ ఎహ్మద్ ఖాదియానీ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువా –త కూడా ప్రవక్తల పరంపర ముగిసి పోలేదన్న తన సొంత విశ్వాసాన్ని చాటుతూ తాను కూడా ఒక ప్రవక్తనని అబద్దపు ప్రసంగాలని చేస్తూ తిరిగాడు. కొంత మంది తెలివిలేని అమాయకులు ఆ మాటలను నమ్మి అతడు కూడా ప్రవక్తేనని నమ్మసాగారు. అంతేకాక ఘోర పాపమైన ఖురాన్ యొక్క వాక్యాల యొక్క భావాన్ని మార్చివేస్తారు. ఇంతటితో ఆగ –క ప్రవక్తల పరంపర ముగిసిందన్న విషయాన్ని తెలియజేసే హదీసుల అర్థాన్ని మార్చివేసి వివరిస్తారు. అలా అమాయక ముస్లిమ్‌లను వారు తమ బుట్టలో వేసుకుంటారు.

అల్లాహ్ తఆలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ముద్రను (ఖాతమ్) అనుగ్రహించి ఉన్నారు. ఇతర ఏ ప్రవక్తకు అనుగ్రహించబడలేదు. అందుకే ప్రవ –క్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహి వసల్లమ్ గారిని ఖాతమున్ నబియ్యీన్ అని అంటారు. (ఖాతమ్ అనే పదానికి రెండు అర్థాలు ఉన్నాయి. ఒకటి ముద్ర మరియు రెండవది చిట్ట చివర అని. ఇంకా మనకు అర్థమయ్యేటట్లు చెప్పాలంటే, ఏదైనా లెటర్ లేక పత్రం తయా రు అయిన తరువాత దానికి సంబంధించిన పెద్ద చేత ఆమోద ముద్ర వేయబడుతుంది. అప్పటి వరకు అది చెల్లు బాటు కాదు. అలాగే ప్రవక్తల పరంపరకు మరియు మంచిని వ్యాపింపచేసేందుకు మన ప్రవక్త గారి ముద్రను అల్లాహ్ తాలా ఆమోదించారన్నమాట.)

కానీ, ఖాదియానీలు తప్ప మిగతా అందరూ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలై– హి వసల్లమ్ గారిని ఖతమున్ నబియ్యీన్ అనగా చిట్ట చివరి ప్రవక్తగా ఏకీభవించారు. ఇ –దే విషయం సహీహ్ హదీసులలో కూడా వివరించి ఉంది.

“ఎవరైతే ముహమ్మద్ గారి తర్వాత తాను ప్రవక్తనని అంటాడో, అతడు అబద్ధం పలికేవాడు. (దీనికి శిక్షగా అతడిని చంపివేయాలి.”

అందుకే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కాలంలో ఎప్పుడైతే అస్వద్ అన –సి అనే వ్యక్తి తాను ప్రవక్తనని ప్రకటించాడో, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ– సల్లమ్ గారు తన అనుచరుడ్ని అస్వద్ అనసిను చంపమని ఆదేశమిచ్చారు. అలా అతడి తల నరికివేయబడింది.

మరొక సారి అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహు అన్హు గారు, ముసలైమా కజ్జాబ్ అ –నే తిరస్కారి తానూ ప్రవక్తనేనని ప్రకటించగా, అతడిని చంపడానికి ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు అన్హు గారి ఆధిపత్యంలో సైన్యాన్ని రవాణా చేసారు. చివరికి ముసైలమా క –జ్జాబ్‌తో పాటుగా 2800 మంది అతడి అనుచరులను నరకానికి పంపించేసారు.

అదే విధంగా తలహా అసదీ కూడా ప్రవక్తనేనని ప్రకటించగా హజ్రత్ అబూ బకర్ సిద్ధీఖ్ రజియల్లాహు అన్హు గారు అతడిని కూడా చంపమని ఆదేశించారు.

ఇలాగే హారిస్ అనే వ్యక్తి తాను కూడా ప్రవక్తనేనని ప్రకటించగా అప్పటి ఖలీఫా

అబ్దుల్ మలిక్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరుల మరియు తాబయీన్ల సలహా మేరకు అతడిని కూడా చంపి ఉరికంబానికి ఎక్కించాడు. అలాగే హారూన్ రషీద్ రెహ్మతుల్లాహి అలైహి గారి కాలంలో మరొకడు కూడా ప్రవక్తనని ప్రకటించగా, న్యాయ-స్థానం ఆదేశాల మేరకు అతడికి కూడా మరణ శిక్షకు గురిచేయడం జరిగింది.

అల్లాహ్ సమ్మతించిన ఇస్లాం మరియు ముస్లిమ్ల ప్రకారం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత ఎటువంటి ప్రవక్తా రారు. ఎవరైతే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత ప్రవక్తనని ప్రకటించుకుంటాడో, అతడు మురద్ అంటే ఇస్లాం నుండి వెనుతిరిగినట్లే మరియు అలా ప్రకటించుకున్నవాడిని ప్రవక్తగా నమ్మిన వారు కూడా మురద్లే అంటే ఇస్లాం నుండి వెను తిరిగిన వారే. ఇస్లా-మ్లో మరియు ఇస్లామ్ను రాజనీతిగా అనుసరించే దేశంలో మురద్ యొక్క శిక్ష మరణ శిక్షే.

ఇంకో గమ్మత్తైన విషయం ఏమిటంటే ఖాదీయానీలలో కూడా వాళ్ళ ప్రవక్తను లేక వాళ్ళ ఖలీఫాను విశ్వసించనివాడి శిక్ష కూడా మరణమే. హకీ నూరుద్దీన్ ఇలా అన్నాడు:

"నన్ను దేవుడు ఖలీఫాగా (అంటే ప్రవక్త గారి వారసుడిగా) నియమించారు. ఇప్పు-డు మీ మాటలతో ఆ పదవి నుండి తొలిగించబడను. (మీరు చెప్పినంత మాత్రన నేను ఖలీఫా నుండి తొలగను). ఇంకా ఎవరికీ నన్ను తొలిగించే శక్తి కూడా లేదు. ఒకవేళ మీరు ఈ విషయములో బలవంతం చేసే నా దగ్గర కూడా ఎంతమందో ఖాలిద్ బిన్ వలీద్లు ఉన్నారు. వారు మిమ్మల్ని మురద్ల మాదిరిగా శిక్షిస్తారు."

(తష్హీదుల్ అజ్హాన్ శీర్షిక 11, పేజీ 12)

సభీ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ నసీహత్

అన్ అబీ హురైరత రజియల్లాహు అన్హు నె రివాయత్ కియా కె రసూలుల్లాహ్ సల్ల-ల్లాహు అలైహి వసల్లమ్ నె ఫర్మాయా, "జొ అల్లాహ్ ఔర్ ఆఖిరత్ కె దిన్ పర్ ఈ-మాన్ రఖ్తా హొ, ఉసె అప్నె పడోసీ కా ఇక్రామ్ కర్నా చాహియె. సహాబా నె పూ-ఛా 'యా రసూలల్లాహ్! పడోసీ కా పడోసీ పర్ క్యా హక్ హై? ఫర్మాయా, "అగర్ వొ తుమ్ కుఛ్ మాన్గె తొ ఉస్ కొ దె దియా కరొ"." (అత్తర్గీబ్ వత్తర్హీబ్: 3657)

అకాయిదె ఇస్లాం

ఖుర్‌ఆన్ మరియు హదీసు వెలుగులో

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

ఇతర వర్గాల గురించి మా విశ్వాసం ఏమిటంటే,

ఖాదియానీలు

1. ఎవరైతే తమని తాము అహ్మదీ అని కూడా అంటుంటారో వారు మన ప్రవక్త సల్లల్లా–హు అలైహి వసల్లమ్ గారు ఆఖరు దైవ ప్రవక్త అన్న విషయాన్ని తిరస్కరిస్తారు. మన ఆఖ –రి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత మిర్జా గులా –మ్ అహ్మద్ లాంటి మూర్ఖుడ్ని ప్రవక్తగా భావిస్తారు. అతడి పై 'వహీ' అంటే దైవ సందే–శం అవతరిస్తుందని అంటారు.
2. దైవ ప్రవక్తలను కించ పరుస్తారు.
3. దివ్య ఖురాన్ యొక్క ప్రవచనాలకు తప్పుడు భావాన్ని బోధిస్తారు.
4. మిర్జాను నమ్మని వారిని కాఫిర్‌లుగా చెప్పుకొస్తారు.
5. ఈ మాటలన్నీ వారి పుస్తకాలలో వ్రాయబడి ఉన్నాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే వా–రు వాస్తవ ఇస్లామ్‌ను విడిచి ఓ కృత్రిమ ఇస్లామ్‌ను, అలాగే దైవ ప్రవక్త ముహమ్మద్ సల్ల –ల్లాహు అలైహి వసల్లమ్ గారిని విడిచి ఓ అబద్ధపు ప్రవక్కను నమ్ముతారు.
6. ముస్లిమ్‌లు వారితో ఎటువంటి సంబంధాలు ఏర్పర్చుకోవడం హరామ్ (నిషేధం). వారి సామాజిక బాయ్‌కాట్ ఎంతో అవసరం. ఒక వేళ తమ విశ్వాసమును కాపాడుకోవాలని, ప్రళయదినాన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి సిఫారసు దక్కాలని అనుకుంటే కనుక ఖాదియానీల నీడ నుండి కూడా తమని తాము రక్షించుకోవాలి.

ఎహ్‌లె ఖురాన్

1. వాస్తవానికి వీరు "మున్‌కిరీనే హదీస్" అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి బోధనలను తిరస్కరించు వారు.

2. వారి మౌలిక విశ్వాసము ఏమిటంటే "ఇస్లామ్ చట్టము 'దివ్య ఖురాను' మాత్రమే, దీని ప్రకారంగానే అమలు చేయాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మరణాంతరం వారి బోధనల పై అమలు చేసే ఆవశ్యకత లేదు, ఒక వేళ వున్నా వారి బోధనలు భద్రప –ర్చబడ్డాయని గ్యారంటీ లేదు, కాబట్టి వాటి పై అమలు చేసేందుకు ఇప్పడు ఆస్కారము లేదు" అని అంటుంటారు.

3. అందు కోసమే వారు హదీసుల మధ్య బలవంతంగా విభేదాన్ని చూపించి లేదా ము– హద్దిసీన్‌ల (హదీసు విద్యలో ప్రావీణ్యత సాధించిన వారి) విమర్శలను చూపించి "హదీసు లు ఆమేదయేగ్యము కావు, దివ్య ఖురాన్ ఒక్కటే అమలు చేసేందుకు చాలు" అన్న అభి– ప్రాయము కల్గించేందుకు ప్రయత్నిస్తారు.

4. ఈ వర్గము కూడా ముస్లిమ్‌లందరి ఏకగ్రీవ నిర్ణయం ప్రకారం ఇస్లాంకు సంబంధించి నది కాదు. వారితో పొత్తులు హరామ్ మరియు శాస్త్ర సమ్మతము కాని కార్యము.

<u>దీన్ దార్ అంజుమన్</u>

1. అనగా సిద్దీఖ్ దీన్ దార్ లేదా చన్ బస్వేష్వర్‌ను నమ్మేవారు.

2. వీరు మొదట్లో ఖాదియనీల లాంటి విశ్వాసములు కలిగివుండేవారు.

3. ప్రస్తుతం వారి కన్నా ఘోరమైన విశ్వాసములు కలిగి వున్నారు.

4. వారు. "అల్లాహ్ తఆలా సిద్దీఖ్ దీన్ దార్ లేదా చన్ బస్వేష్వర్ రూపములో ఈ లోక ములో అవతరించారని" నమ్ముతారు.

5. అంతే కాక వారి నాయకుడిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి రెండవ జన్మ అని మరియు రెండవ జన్మలో వారు మరింత శక్తివంతులని విశ్వసిస్తారు. పుణ్యాత్ములను దేవుని సంతానముగా భావిస్తారు.

6. తమ వర్గానికి చెందిన ఖలీఫాలు(నాయకులను) దైవ ప్రవక్తలతో పోలినవారని, ప్రవక్త –లతో సరిసమానులని అనుకుంటారు.

7. ముస్లిమ్‌లను ప్రవక్తల కంటే గొప్ప వారిగా భావిస్తారు. మతాలన్నీ సరైనవే అని అంటా రు. వీటన్నిటి కంటే ఘౌరమైన విషయాలు వారి లిట్రేచర్ లో వున్నాయి. 8. వీరు తమని

తాము ముస్లిమ్‌లుగా భావించినప్పటికీ వారి విశ్వాసాల వెలుగులో వారికి ఇస్లాం తో ఎ టువంటి సంబంధము లేదు అని తెలుస్తుంది. కాబట్టి వారికి దూరంగా వుండాలి.

షియా

1. ఈ వర్గం యూదుల వ్యూహముతో ఇస్లాంలో చీలికలు ఏర్పర్చేందుకు ఉనికిలోకి తేవబ –డిన మొట్టమదటి వర్గం.
2. ఈ వర్గములో మరెన్నో చిన్న చిన్న వర్గాలు వున్నాయి. అందులో కొన్ని వర్గాలకు ఇస్లా –మ్‌తో సంబంధము వుంటే మరి కొన్నిటికి ఇస్లాంతో ఎటువంటి సంబంధము లేదు.
3. ప్రత్యేకించి ఇస్నా అషరియ్యా అనబడే పన్నెండు వర్గాలు.

వీరు ముస్లిములందరి ప్రకారం ఇస్లాం యొక్క హద్దులను మీరిపోయిన వారు.

4. సహాబా మరియు దివ్య ఖురాన్ పట్ల వీరి విశ్వాసాలు ముస్లిమ్‌ల విశ్వాసాలకు భిన్నం –గా వున్నాయి.
5. సహాబాలలో ప్రత్యేకించి హజ్రత్ అబూ బక్ర్ మరియు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హుమాను వీరు ఎంతగానో ద్వేషిస్తారు మరియు వారిద్దరినీ (న ఊజు బిల్లాహ్) కాఫిర్‌లు –గా పరిగణిస్తారు.
6. షియాను మాత్రమే విశ్వాసులుగా మిగిలిన వారందరినీ అవిశ్వాసులుగా భావిస్తారు. వీ –రి ఇమాములను ప్రవక్తలలా పరిశుద్ధులని, ప్రతీ విషయములో వారినే అనుసరించడం వాజిబ్ (ధర్మ విధి) అని భావిస్తారు.
7. కావున ముస్లిమ్‌లందరూ తమ విశ్వాసాన్ని సంరక్షించుకోవడానికి వారి ఆచార వ్యవ– హారాలకు అలాగే వారితో సంబంధాలకు దూరంగా వుండటం ఎంతో అవసరం.

మెహ్‌దవీ

1. భారత దేశపు పలు రాష్ట్రాలలో ఈ వర్గానికి చెందిన వారున్నారు. కొని ప్రాంతాలలో మెహ్‌దవీ పేరుతో మరి కొన్ని ప్రాంతాలలో మోమిన్ బిరాదరీ లేదా దాయిరా వాలే అని వీరు పిలవబడతారు.

2. వీరు సయ్యద్ మీరా సాహెబ్ జోన్‌పూరీ గారిని ఖాతిమే విలాయత్‌గా సంభోదిస్తారు. అంతే కాకుండా విలాయత్‌కు ఓ కొత్త నిర్వచాన్ని ప్రవేశపెడుతూ మీరా సాహెబ్‌ను దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్‌తో సరిసమానులని అంటారు.

3. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ పై పవిత్ర ఖురాన్ వచనాలు మాత్రమే అవతరిం–చాయని, వారి ఇమామ్ పై ఆ ప్రవచనాల భావము అవతరించిందని వాదిస్తారు.

4. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కాలములో ధర్మ విధులు, విలాయత్ సంభవించిన కాలంలోని ధర్మ విధులు పరస్పరం వేరని అంటూ ధర్మ విధులను రెండుగా వర్గీకరిస్తారు.

5. మిర్జా గారు మహ్దీ అని సాక్ష్యమివ్వడం మౌలిక విశ్వాసాలలో భాగంగా భవిస్తారు. అ లా సాక్ష్యమివ్వని సాధారణ ముస్లిమ్‌లను అహ్లే కితాబ్‌గా పరిగణిస్తారు. (అంటే ఏక దైవా న్ని నమ్మే పురాతన యూదులు మరియు క్రైస్తవుల జాబితాలో ముస్లిమ్‌లను జమపర్చారు)

6. వారు విశ్వసించే విషయాలలో కొన్ని కుఫ్ర్ (అనగా అవి ఇస్లాంకు వ్యతిరేకమైనవి. అ–టువంటి విశ్వాసాలు కలిగిన వాడు కాఫిర్‌గా పరిగణించబడతాడు) మరికొన్ని బిదఅత్ (అ –నగా ఇస్లాం బోధించని కొత్త విషయాలు. వాటిని నమ్మేవాడు పాపాత్ముడిగా పరిగణించ –బడతాడు). కావున వారి ధర్మ సమ్మేళనాలకు దూరంగా వుండాలి.

7. వారితో సంబంధము కుదుర్చుకునే ముందు వారి అకాయిద్ (విశ్వాసాలు) సరైనవో కా –వో చూసుకోవాలి. సరైనవేనని దృవీకరించుకున్న తరువాతే ముందుకు వెళ్ళాలి.

రబ్బనా లా తుజిగ్ కులూబనా బాద ఇజ్ హదైతనా వ హబ్ లనా మిల్లదున్‌క రహ్మహ్ ఇన్నక అంతల్ వహ్హాబ్. (ఆమీన్)

ఆమంతు బిల్లాహి వ మలాయికతిహీ వ కుతుబిహీ వ రుసులిహీ వల్ యౌమిల్ ఆఖిరి వల్ కద్‌రి ఖైరిహీ వ షర్రిహీ మినల్లాహి తఆలా వల్ బసి బాదల్ మౌత్.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉపదేశం

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం ప్రవక్త సల్ల ల్లాహు అలైహి వసల్లమ్ గారు, 'నీవు ఎవరికైనా బరువు తూచి ఇచ్చేటప్పుడు, తరజు ఒక వైపు (సామాను ఉన్న వైపు) ఒరిగేలా తూచి ఇవ్వు' అని ఉపదేశించారు. (ఇబ్నె మాజా: 2222)

గునాహ్-3

ఇస్లాం నిషేధించిన పెద్ద పెద్ద నేరాలు

ఇమామ్ షంసుద్దీన్ ముహమ్మద్ అజ్ జహబీ (రెహ్)

చేతబడి చేయుడం

దివ్య ఖురాన్‌లోని సూరే బఖ్‌రా యొక్క నూట రెండవ ఆయతులో ఇలా వుంది:
"వలా కిన్నష్ షయాతీన కఫరూ యుఅల్లిమూనన్ నాసస్ సిహ్‌ర"
భావం: కాని నిశ్చయంగా షైతానులు సత్యాన్ని తిరస్కరించారు. వారు ప్రజలకు జాలవిద్య (చేతబడి) నేర్పించేవారు.

అల్లాహ్ తాలా యొక్క రెహ్మత్(కరుణా కటాక్షాల) నుండి దూరము చేయబడిన షై
–తాన్, మానవులకు చేతబడి చేయడం నేర్పించాడంటే వారి చేత షిర్క్ చేయించాలనే ఉ
–ద్దేసము కాక ఇంకేమి వుంటుండి.

మరో చోట హారూత్ మరియు మారూత్‌ల వృత్తాంతాన్ని తెలుపుతూ అల్లాహ్ తఆ
–లా ఇలా అన్నారు:
"వమా యుఅల్లిమాని మిన్ అహదిన్ హత్తా యకూలా ఇన్నమా నెహ్ను ఫిత్నహ్ ఫలా తక్
–ఫుర్ ఫ యతఅల్లమూన మిన్ హుమా మా యుఫర్రికూన బిహీ బైనల్ మర్‌యి వ జౌజి
–హీ వ మాహుమ్ బి జార్రీన బిహీ మిన్ అహదిన్ ఇల్లా బి ఇజ్నిల్లాహ్"
భావం: "ఎవరికైనా ఆ విద్యను నేర్పించేటప్పుడు, వారిద్దరు ఇలా చెప్పేవారు: "నిశ్చయంగా మేము (మానవులకు) ఒక పరీక్ష! కాబట్టి మీరు (ఈ జాలవిద్యను నేర్చుకొని) సత్యతిరస్కా
–రులు కాకండి. అయినప్పటికీ వారు (ప్రజలు), భార్యాభర్తలకు ఎడబాటు కలిగించే (జాల
–విద్య) వారి దగ్గర నేర్చుకునేవారు. మరియు అల్లాహ్ అనుమతి లేనిదే, దాని ద్వారా ఎవరికీ ఏ మాత్రము హాని కలిగించలేరు." (అల్ బఖ్‌రా: 102)

నేడు, ఎందరో సిరాతె ముస్తఖీమ్ నుండి తప్పిపోయి తప్పుడు దారిలో నడిచేవారు చేతబడి లాంటి అక్రమ కార్యాలలో మునిగి వున్నారు. కొందరు దాన్ని వట్టి హరామ్ (అ
–నగా ఇస్లాంలో నిషేధించబడిన) కార్యము మాత్రమేనని భావిస్తారు. వారికి ఇది కుఫ్

(అవిశ్వాసానికి గురి కావడం) అని తెలియదు. కొందరు కీమియాగిరిలో నిమఘ్నమై వున్నా –రు. వాస్తవానికి అది కూడా చేతబడి లాంటిదే.

కొందరు, స్త్రీ పురుషుల మధ్య ప్రేమా లేదా పోట్లాటలు నాటడంలో లీనమై వున్నా –రు. ఇలానే మరెన్నో కార్యాలు ఈ క్షుద్ర విద్యల ద్వారా చేస్తారు. కాని అవన్నీ షిర్క్(అల్లా –హ్‌ను వీడి ఇతరులను ప్రార్థించడం) క్రిందకే వస్తాయి.

ఇస్లాంలో చేతబడి చేసేవాడికి మరణ దండన విధించబడుతుంది. ఎందుకంటే అ –తడు దీని ద్వారా కుఫ్రకు (అనగా అనిశ్యాసానికి) పాల్పడ్డాడు, లేదా కనీసం అవిశ్వాసా –నికి దగ్గరయ్యాడు.

"సబ్‌యే మూబికాత్" అనగా నాశనానికి దారితీసే ఏడు విషయల గురించి ఒక హదీసులో తెలుపబడి వుంది. ఆ హదీసులో చేతబడి యొక్క ప్రస్తావన కూడా వుంది. కా –బట్టి ప్రతి ఒక్కరూ అల్లాహ్‌కు భయపడుతూ ఇహ–పరలోకాలలో నాశనానికి గురిచేసే ఇటువంటి పనులకు దూరంగా వుండాలి.

హాజ్రత్ బజాలా ఇబ్నే అబ్దహ్ గారి ఉల్లేఖనం ప్రకారం హాజ్రత్ ఉమర్ రజియల్లా –హు అన్హు గారు చనిపోయే ఒక సంవత్సరం ముందు వీరికి ఓ లేఖలో "చేతబడి చేసే స్త్రీ, పురుషులందరినీ చంపేయమని (మరణదండన విధించమని)" ఆదేశించారు.

వహబ్ ఇబ్నే మునబ్బహ్ రహ్మతుల్లాహి అలైహ్ ఇలా అన్నారు: "నేను కొన్ని పుస్త–కాలలో (దైవ గ్రంధాలలో) అల్లాహ్ తఆలా ఈ విధంగా ఉపదేశించినట్లు చదివాను "నేనే సృష్టికర్తను. నేను తప్ప ఇంకెవ్వరూ పూజించడానికి అర్హుడు కాడు. చేతబడి చేసే వారితో నాకు ఎటువంటి సంబంధము లేదు."

హాజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారి కధనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అ లైహి వసల్లమ్ గారు ఈ విధంగా ఉపదేశించారు: "మందుకు అలవాటుపడ్డవాడు, బంధు త్వాలను తెంచేవాడు, చేతబడి చేసేవాడు–ఈ ముగ్గిరిలో ఏ ఒక్కడూ స్వర్గానికి వెళ్ళలేడు."

అలానే హాజ్రత్ ఇబ్నే మసూద్ రజియల్లాహు అన్హు గారి కధనానుసారం ప్రవక్త స ల్లల్లాహు అలైహి వసల్లమ్ ఈ విధంగా ఉపదేశించారు: రికియ్యున్, తమాయిమ్ మరియ తౌలహ్ ఈ మూడు షిర్క్‌గా పరిగణించబడతాయి. (ఈ అరబీ పదాల అర్థం క్రింద క్లుప్తం గా వస్తుంది)

"తమాయిమ్" తమీమహ్ అను అరబీ పదం యొక్క బహువచనం. చిన్న పిల్లలకు మరియు పసువులకు దిష్టి తగలకూండా కాపాడుతుందనే మూఢనమ్మకముతో వారి మెడ లో వేసే కొన్ని ప్రత్యేకమైన దారాలను లేదా డబ్బాలను "తమాయిమ్" అంటారు. అజ్ఞాను లు చేసే పనులలో ఇది కూడా ఒకటి. (ఇటువంటి దారాలు, డబ్బాలు ఏవైతే ఇస్లామ్ యొక్క ఆదేశాలకు విరుద్ధంగా వుంటాయో వాటి ద్వారా వ్యాధులు నయమౌతాయని విశ్వ –సించడం షిర్క్‌గా భావించబడుతుంది).

"తౌలహ్" ఇది ఓ రకమైన చేతబడి. దీని ద్వారా ఇద్దరు స్త్రీ పురుషుల మధ్య ప్రే –మను పెంపొందించడం జరుగుతుంది. ఇది కూడా షిర్క్ (అనగా అల్లాహ్‌కు సాటి కల్పిం చడమే). ఎందుకంటే దీన్ని నమ్మేవాడు అల్లాహ్ రాసిన రాతకు కూడా విరుద్ధంగా పనిచేసే కొన్ని శక్తులు కూడా వున్నాయని నమ్ముతున్నాడు. అందువల్ల అలా చేయడం కూడా షిర్క్ అని అనబడుతుంది.

రికియున్ అనగా నోటితో ఏమైనా చదివి మనిషిపై వూదటం. అబూ (సల్మాన్) ఖ –త్తాబీ రహ్మతుల్లాహి అలైహ్ గారి ప్రకారం ఇది దివ్య ఖురాన్ ఆయతుల ద్వారా లేదా దైవ నామమును జపించి (లేదా ఇంకే ఇతర దువాల ద్వారా) చేసినట్లైతే అది శ్యాస్త్ర సమ్మ తమైన కార్యమే. అందులో ఎటువంటి తప్పు లేదు. ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తమ మనుమళ్లు హసన్ మరియు హుసైన్ పై క్రింది దువా పఠించి ఊదేవారు. "ఉ ఈఇజుకుమా బి కలిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ కుల్లి షైతానిన్ వ హామ్మతిన్ వ మిన్ కుల్లి ఐనిన్ లామ్మహ్"

ఈ రోజుల్లో తయత్తుల విషయంలో సాధారణ ప్రజలు హద్దులు మీరిపోయి, విధి వ్రాతను మర్చే శక్తి అల్లాహ్‌కు మాత్రమే కాకుండా ఇతరులలోనూ వుంది అన్న నమ్మకానికి దగ్గరౌతున్నారు. ఇది ఇలా వుండగా ప్రముఖులు అనగా ధర్మపరులు అనబడేవారిలోనూ ఈ విషయంలో ధర్మవిధులకు కట్టుబడి వుండేవారు చాలా అరుదుగా వున్నారు. ఈ నేప– ద్యంలో దృఢ విశ్వాసము లేని కొందరికి ఈ తాయత్తుల ద్వారా ఒకటీ–రెండు పనులు జ –రిగినట్లు అనిపిస్తే ఇక అన్నిటినీ వదిలేసి అందులోనే మునిగిపోతారు. ఈ విధంగా విశ్వా

సానికి ప్రజలు దూరమౌతున్నారనే మన పెద్దవారు తాయత్తులకు దూరంగా వుండేవారు. శాస్త్ర సమ్మతమైన తాయత్తులు కూడా ఇచ్చేవారు కాదు. ఈ అంశాన్ని ధర్మ శాస్త్ర వెలుగు లో సరిగ్గా అర్థం చేసుకోవాలంటే హకీముల్ ఉమ్మత్ హజ్రత్ అష్రఫ్ అలీ థానవీ గారు వ్రాసిన చిరు పుస్తకం "అత్ తకియ్యు ఫీ అహ్కామిర్ రికియ్యు" అధ్యాయనం చేయాలి. దీని అధ్యాయనం వల్ల ఈ అంశం పై చాలా లోతైన అవగాహన కలుగుతుంది.

వారు రచించిన ఈ చిరు పుస్తకం యొక్క సారాంశము స్వయంగా వారే ఈ విధం గా వ్రాసారు: శాస్త్రములో విధించబడిన షరత్తులన్నిటికీ లోబడి, ఏ విషయాలైతే ప్రజల వి శ్వాసాన్ని నాశనం చేస్తాయనే అన్వేషణ వల్ల వీటి నుండి ఆపడం జరిగిందో అవి దూరమై నప్పుడు ఇటువంటి కార్యాలలో ఎటువంటి కీడు లేదు. బెహిష్తీ జేవర్ తొమ్మిదవ భాగంలో దీనికి సంబంధించి మరెన్నో ఆదేశాలను చూడగలరు.

కొంత మంది ఎంతో నిష్ఠతో అమలియ్యాత్ చేస్తారు. ఆపదలోవున్న ఓ ముస్లిమ్ సోదరుని సహాయము చేయాలనే మంచి ఉద్దేశం తోనే వారు ఇవన్నీ చేస్తారు. ఇటువంటి వారితో విన్నవించుకునేది ఏమిటంటే వారి వద్దకు వచ్చే రోగులందరికీ ధర్మాన్ని పాఠించ– మని గట్టిగా తాకీదు చేయండి. నమాజు చేయని వారికి వీటి వల్ల ఎటువంటి లాభము క –లుగదని, అన్ని పూట్లా నమాజు చేయమని అలాగే దేవుడు తల్చుకోనిదే ఏమీ జరగదనీ, చికిత్సతో పాటు దేవునితో ప్రార్ధన కూడా చేయాలని, రాత్రి చివరి భాగంలో లేచి దువా చేయమని వారి మనస్సును ఏకేశ్వరుడైన, సర్వ శక్తులు కలిగినవాడైన అల్లహ్ వైపుకు మ –ర్లించాలి.

నరకం యొక్క గోడ

అబీ సయీద్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లా–హు అలై హి వసల్లమ్ గారు, "నరకాగ్నిని చుట్టూ నాలుగు గోడలు ఉన్నాయి(నాలుగు గోడల మధ్య ఉంది).ఒకొక్క గోడ వెడల్పు 40 సంవత్సరాలు నడచినంతగా ఉంది. (ముస్తద్‌రక్: 2062)

ఇస్లామీ చరిత్ర–11

హజ్రత్ హూద్ అలైహిస్సలామ్

పూర్వం ఆరబ్బులో ఆద్ అనే జాతి వారు ఉండేవారు. వీరి ప్రస్తావన ఖుర్ఆన్‌లో 25 సార్లు వచ్చింది. ఈ జాతివారు దక్షిణ అరబ్బు ప్రాంతంలో ఉండేవారు. అమాన్ నుండి యమన్ వరకు 13 వంశాలలో విస్తరించి ఉండేది. యమన్ యొక్క పట్టణమైన హజరమూత్ వీరి రాజధానిగా ఉండేది. వీరు హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు వచ్చి వెళ్ళిన 400 సంవత్సరాల తరువాత మరియు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు వచ్చే 2000 సంవత్సరాల ముందు కాలానికి చెందినవారు. వీరు తమ కాలంలో ఎంతో బలమైన వారు మరియు నిర్మాణ కౌశల్యంలో ఆరి తేరిన వారు.

వీరు కొండలు చెక్కి అద్భుతమైన కట్టడాలను కట్టేవారు. వీరు సిరి సంపదల మైకంలో తన ప్రభువును మరచి ఇహలోకపు వాంఛలకు బానిసలైపోయారు. బలహీనులపై దౌర్జన్యం చేయడం ఆరంభించారు. న్యాయాన్ని ధిక్కరించేవారు. తమ వద్ద ఉన్న సిరి సంపదలు మరియు బలగాన్ని చూసుకుని పొగరుతో కళ్ళు మూసుకు పోయి జీవించసాగారు. ఎప్పుడైతే వీరి దౌర్జన్యాలు, మరియు బహుదైవారాధన చేస్తూ దారి తప్పి నడవసాగారో, అప్పుడు అల్లాహ్ వారి వద్దకు హజ్రత్ హూద్ అలైహిస్సలామ్ గారిని ప్రవక్తగా పంపారు.

ఏప్పుడైతే ఆద్ సంతతికి చెందినవారు విగ్రహారాధన మరియు బహుదైవారాధనలో మునిగిపోయారో అల్లాహ్ తఆలా వారికి సన్మార్గం చూపేందుకు హజ్రత్ హూద్ అలైహిస్సలామ్‌ను దైవ ప్రవక్తగా నియమించి వార వద్దకు పంపించారు. వారు ఆద్ సంతతికి చెందినవారందరికీ ఏక దైవారాధన వైపుకు పిలిచారు. బహుదైవారాధన మరియు విగ్రహారాధన, అలానే ఇతరులపై దౌర్జన్యం చేయడం నుండి ఆపారు. కాని వారు మాత్రం వారి హితబోధను ఆలకించకుండా వారిని తిరస్కరించసాగారు.

హజ్రత్ హూద్ ఆలైహిస్సలామ్ వారందరినీ అల్లాహ్ ఆగ్రహానికి గురికావద్దని హెచ్చరించారు. కాని వారు మాత్రం "నువ్వు నిజంగా ప్రవక్తవైతే దేవుని శిక్షను మా పై వచ్చేలా చేయి" అని ఎక్కిరిస్తూ వ్యాఖ్యానించసాగారు. వారి మొండితనం మరియు వారిని చూసి అల్లాహ్ తఆలా మూడు సంవత్సరాల వరకు వారిని కరువు కాటకాలకు గురిచేసారు. దీని మూలంగా వారి తోటలూ, పొలాలు మరియు చేనెలు అన్నీ సర్వ నాశనమైపోయాయి. ఇంత పెద్ద శిక్షను చవి చూసిన తరువాత గుణపాఠము నేర్చుకోకుండా వారు ఇంకా మొండిగా వ్యవహరించసాగారు.

చివరికి రెండవసారి అల్లాహ్ యొక్క ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఒక వారం వరకూ ఆగకుండా వీచిన తుఫాను గాలిలో వారు ఆచూకి కూడా లేకుండా పోయారు. ఆద్ సంతతి యొక్క వినాశనము తరువాత హజ్రత్ హూద్ అలైహిస్సలామ్ విశ్వాసులను తమ వెంట తీసుకొని యమన్‌కు చెందిన "హజ్రమూత్" అనే పట్నానికి తీసుకెళ్ళారు. ఇక్కడ యాభై సంవత్సరాలవరకు దైవ సందేశాన్ని బోధిస్తూ 464 సంవత్సరాల వయస్సులో మరణించారు.

Contd after pg. no: 28

హజ్రత్ రబియా అస్లమీ రజియల్లాహు అన్హా గారు తన పెళ్ళి గురించి జరిగిన సంఘటనలను చాలా వివరంగా చెప్పేవారు. మొదట ఏదో ఒక కారణం వల్ల తాను పెళ్ళి చేసుకోకూడదని నిర్ణయించుకున్నారట. కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అనేక సార్లు వివరించి పెళ్ళికి ఒప్పించారు మరియు వారి సమక్షంలోనే పెళ్ళి జరిపించారని చెప్పుకొచ్చారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇంతగా అతడికి సర్ది చెప్పి పెళ్ళి జరిపించారంటే పెళ్ళి యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు.

హజ్రత్ అబూ నుజైహ్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు "పెళ్ళి చేసుకోని మగవారిని మరియు ఆడవారిని సిరి సంపదలు ఉన్నా కూడా వారిని పేదవారు మరియు దరిద్రులు" అని అన్నారు.

(మజ్‌మఉజ్ జవాయిద్: 464/4)

పెళ్ళి

ఇస్లామీ పరిభాషలో 2.2

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ
నాజిమ్ ఇదారా అషాఅతుల్ ఉలూమ్ హైదరాబాదు

<u>హదీసులలో నికాహ్ యొక్క ఆదేశం మరియు ప్రోత్సాహం</u>

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ రజియల్లాహు అన్హు గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా తెలియజేసారని పేర్కొన్నారు:

"నాలుగు విషయాలు ప్రవక్తల స్వభావంలోనూ మరియు వారి ఆచరణలో ఉన్నాయి. అవి బిడియం, పరిమళం(అత్తరు), మిస్‌వాక్(పళ్ళు శుభ్రం చేయడం) మరియు నికాహ్ (పెళ్ళి చేసుకోవడం)." (ముస్నదె ఎహ్మద్: 425/5)

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా పేర్కొన్నారు:

"అల్లాహ్, ముగ్గురు వ్యక్తులకు సహాయం చేయడాన్ని తన హక్కుగా భావిస్తారు. ఈ ముగ్గురిలో ఒకడిగా ఆ వ్యక్తిని కూడా జతపరిచారు ఎవరైతే తన మాన మర్యాద మరియు పవిత్రతలను కాపాడుకోవడం కోసం ఏ మహిళనైనా పెళ్ళి చేసుకుంటాడో."

(సుననె బైహకీ: 537/10)

హజ్రత్ అబూ హురైర రజియల్లాహు అన్హు గారు ఇలా నివేదించారు:

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, పేళ్ళి చేసుకోకుండా ఒంటరిగా బ్రహ్మచారిగా/బ్రహ్మచారిణిగా ఉండాలని నిర్ణయించుకున్న మగవానిపై మరియు ఆడవారిపై లానత్ చేసారు (అంటే శపించారు). (మజ్‌మఉజ్ జవాయిద్: 461/4)

హజ్రత్ అబూ నుజైహ్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం, "పెళ్ళి చేసుకోవడానికి కావలసిన శక్తి మరియు సామర్థ్యాలు ఉన్నా చేసుకోనివారు, నాతో లేరు అంటే నా ఉమ్మత్‌లో అటువంటి వారికి స్థానం లేదు అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సెలవిచ్చారు." (మజ్‌మఉజ్ జవాయిద్: 462/4)

హజ్రత్ ఉబేద్ బిన్ సయీద్ రజియల్లాహు అన్హు గారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారని నివేదించారు:

"ఎవరైతే నా యొక్క స్వభావాన్ని ఇష్టపడతారో, వాళ్ళు నా యొక్క సున్నత్‌లను ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరియు నికాహ్(పెళ్ళి) చేసుకోవడం కూడా నా యొక్క ఆచరణే(సున్నత్)." (మజ్‌మఉజ్ జవాయిద్: 462/4)

పైన పేర్కొన్న హదీసును ప్రస్తావిస్తూ, హజ్రత్ అల్లామా అబ్దుర్ రవూఫ్ మునావీ రెహ్మతుల్లాహి అలైహి గారు ఇలా వివరించారు: "ప్రేమ యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ప్రియుడు తాను ప్రేమించేవానికి అన్ని విధాలా అంకితమైపోతాడు మరియు వారి యొక్క ఆదేశాలను శిరసావహిస్తాడు(అంటే ఆచరిస్తాడు) మరియు అతడి ఆచరణలకు విరుద్ధంగా నడవనీయదు."

ఎవరైనా సరే నేను ఫలానా వారిని ప్రేమిస్తున్నాను అని వాదనలు చేసారనుకుందాం. కానీ అతడి చేష్టలు తను ప్రేమిస్నువారి ఇష్టమైన విధంగా లేవనుకోండి, అలా అతడు చేసిన వాదనలు శుద్ధ అబద్దాలని మరియు అతడిని అబద్ధాలకోరు అని అంటాము ఎలాగైతే అల్లాహ్ తాలా పేర్కొన్నారో: "క్‌ుల్ ఇన్ ‌ కున్ ‌ తుమ్ తుహ్‌బ్బూనల్లాహ ఫత్తబిఊనీ" అంటే "నీవు కనుక అల్లాహ్‌ను ప్రేమిస్తున్నాను అని వాదిస్తే, నన్ను ఆచరించు(నేను ఆదేశించిన విధంగా ఆచరించు)." (ఫైజుల్ కదీర్: 39/6)

హజ్రత్ సఆద్ బిన్ అబీ వక్కాస్ రజియల్లాహు అన్హు గారిచే ఇలా నివేదించబడినది. "హజ్రత్ ఉస్‌మాన్ బిన్ మజ్‌ఊన్ రజియల్లాహు అన్హు గారు పెళ్ళి చేసుకోకుండా ఉంటానని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అనుమతి కోరగా, వారు నిరాకరించారు. వారు కనుక అతనికి అనుమతి ఇచ్చి ఉంటే మేమందరమూ మమ్మల్ని మేమే పెళ్ళికి అసమర్థులుగా చేసుకునేవారము." (ముస్లిమ్: 1402)

ఇక్కడ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే హజ్రత్ ఉస్‌మాన్ బిన్ మజ్‌ఊన్ రజియల్లాహు అన్హు గారు ఏకాగ్రతతో అల్లాహ్ యొక్క ఆరాధన చేయడానికి మరియు అల్లాహ్ తప్ప మరే ఇతర విషయాలపై ధ్యాస ఉండకూడదన్న ఉద్దేశ్యంతో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అనుమతి అడిగారు.

ఎప్పుడైతే అల్లాహ్ యొక్క ఆరాధన మరియు వారి అనుగ్రహం పొందడానికి కూడా పెళ్ళి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండడానికి అనుమతి ఇవ్వబడలేదో, నిరక్ష్యం మూలంగా మరియు పెళ్ళిలో అయ్యే లేనిపోని ఆర్భాటాల వల్ల పెళ్ళి చేసుకోకుండా ఉండడం సరికాదు. అలా పెళ్ళి చేసుకోకుండా సమాజం పెరిగి పోతున్న తప్పులను మరియు అనైతికతను మరియు అపవిత్రతను ఎదురుకుంటూ ఉండడం ఎంత వరకు సబబు. అలా ఎదురుకుంటూ ఉండడమే కాక వాటికి అలవాటు పడిపోవడం మరియు చేయడాన్ని ఇసామ్ ఎలా భరిస్తుంది?

హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారు ఇలా నివేదించారు: “ఎవరైతే పెళ్ళి చేసుకున్నారో, వారు మతశాస్త్రంలోని సగ భాగాన్ని అమలు చేసినట్లే. ఇక అతడు మిగతా సగ భాగన్ని కాపాడడానికి మరియు అలా కాపాడే సమయం జరిగే లోపాల నుండి అల్లాహ్ తాలాతో భయపడాలి.” (మజ్‌మఉజ్ జవాయిద్: 464/4)

మరొక హదీసులో సగం విశ్వాసం అనే పదానికి బదులుగా సగం మతం అన్న పదాన్ని ఉపయోగించడం జరిగింది.

అల్లామా అబ్దుర్ రవూఫ్ మనావీ రెహ్మతుల్లాహి అలైహి గారు ఈ హదీసు యొక్క వివరణలో ఇలా అన్నారు: దైవభీతిలో రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఒకటి నికాహ్ చేసుకోవడం వలన దొరుకుతుంది. రెండవ భాగం మిగతా ఆదేశాలను అమలు చేయడం వలన దొరుకుతుంది.

అబూ హాతిమ్ రెహ్మతుల్లాహి అలైహి గారు ఇలా చెప్పారు: “సాధారణంగా ఒకరి మత విశ్వాసం రెండిటిని కాపాడడం వల్ల అది కూడా రక్షించబడుతుంది. ఒకటి మర్మాంగం మరియు రెండవది పొట్ట.”

అందుకే పెళ్ళిని (నికాహ్‌ను) సగం విశ్వాసం లేక సగం మతం అని అన్నారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజియల్లాహు అన్హు గారు ఇలా చెప్పుకొచ్చారు: “నా జీవితంలో ఇంకా పది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి అని తెలిసినా, ననేను ఆ చివరి పది రోజులు భార్య లేకుండా గడపడాన్ని ఇష్టపడను.” (మజ్‌మఉజ్ జవాయిద్: 461/4)

Contd. on page no: 25

దర్సె ఖుర్ఆన్

ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్ దామత్‌బరకాతుహుమ్

సూరతుల్ గాషియహ్ سُوْرَةُ الْغَاشِيَةِ

యె సూరహ్ మక్కీ హై. ఇస్ మెఁ ఛెబ్బీస్ ఆయతేఁ హైఁ ఔర్ ఏక్ రుకూ హై.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

బిస్మిల్లాహిర్రహ్‌మానిర్రహీమ్.

షురూ అల్లాహ్ కె నామ్ సె జొ సబ్ పర్ మెహెర్‌బాన్ హై, బహుత్ మెహెర్‌బాన్ హై.

هَلْ اَتٰىكَ حَدِيْثُ الْغَاشِيَةِ ۝١

1. హల్ అతాక హదీస్‌ుల్ గాషియహ్. క్యా తుమ్హెఁ ఉస్ వాకియె (యానీ కయామత్) కీ ఖబర్ పహూఁచీ హై, జొ సబ్ పర్ ఛా జాయేగా? (1)

(1) యె "గాషియహ్" కా తర్జుమా హై. ఔర్ ఇసీ వజహ్ సె ఇస్ సూరత్ కా నామ్ గాషియహ్ హై.

وُجُوْهٌ يَّوْمَئِذٍ خَاشِعَةٌ ۝٢

2. వుజూహున్ఁ యౌమయిజిన్ ఖాషియహ్. బహుత్ సె చెహెరె ఉస్ దిన్ ఉతరె హువె హొఁగె.

عَامِلَةٌ نَّاصِبَةٌ ۝٣

3. ఆమిలతున్ఁ నాసిబహ్. ముసీబత్ ఝేల్తె హువె, థకన్ సె చూర్!

تَصْلٰى نَارًا حَامِيَةً ۝٤

4. తస్‌లా నారన్ హామియహ్. వొహ్ దెహెక్తీ హువీ ఆగ్ మెఁ దాఖిల్ హొఁగె

تُسْقٰى مِنْ عَيْنٍ اٰنِيَةٍ ۝٥

5. తుస్‌కా మిన్ ఐనిన్ ఆనియహ్. ఉన్హెఁ ఖౌల్తె హువె చెష్మె సె పానీ పిలాయా జాయెగా.

لَيْسَ لَهُمْ طَعَامٌ اِلَّا مِنْ ضَرِيْعٍ ۝٦

6. లైస లహుమ్ తొఆమున్ ఇల్లా మిన్ జరీఅ్. ఉన్ కేలియె ఏక్ కాంటెదార్ ఝూడ్ కె సివా కోయీ ఖానా నహీఁ హొగా.

لَا يُسْمِنُ وَلَا يُغْنِيْ مِنْ جُوْعٍ ۝٧

7. **లా యుస్‌మిను వలా యుగ్‌నీ మిన్ జూత్.** — జొ న జిసమ్ కా వజన్ భడాయెగా, ఔర్ న భూక్ మిటాయెగా.

وُجُوهٌ يَوْمَئِذٍ نَّاعِمَةٌ ۝٨

8. **వుజూహుయ్యౌమిజిన్ నాఇమహ్.** — బహుత్ సె చెహెరె ఉస్ దిన్ తరొ తాజా హొఁగె.

لِّسَعْيِهَا رَاضِيَةٌ ۝٩

9. **లిసత్‌యిహా రాజియహ్ .** — (దునియా మెఁ) అప్నీ కీ హువీ మెహెనత్ కీ వజహ్ సె పూరీ తరహ్ ముత్‌మయిన్

فِي جَنَّةٍ عَالِيَةٍ ۝١٠

10. **ఫీ జన్నతిన్ ఆలియహ్.** — ఆలీ షాన్ జన్నత్ మెఁ హొఁగె.

لَّا تَسْمَعُ فِيهَا لَاغِيَةً ۝١١

11. **లా తస్‌మఉ ఫీహా లాగియహ్.** — జిస్ మెఁ వొ కోయీ లగ్‌వ్ బాత్ నహీఁ సునేఁగె.

فِيهَا عَيْنٌ جَارِيَةٌ ۝١٢

12. **ఫీహా ఐనున్ఁ జారియహ్.** — ఉస్ జన్నత్ మెఁ బెహెతె హువె చెష్మె హొఁగె.

فِيهَا سُرُرٌ مَّرْفُوعَةٌ ۝١٣

13. **ఫీహా సురురుమ్ఁ మర్‌ఫూఅహ్.** — ఉస్ మెఁ ఊఁచీ ఊఁచీ నషిస్తెఁ హొఁగీ

وَأَكْوَابٌ مَّوْضُوعَةٌ ۝١٤

14. **వ అక్‌వాబుమ్ఁ మౌజూఅహ్.** — ఔర్ సామ్నె రఖె హువె ప్యాలె.

وَنَمَارِقُ مَصْفُوفَةٌ ۝١٥

15. **వనమారిక్కు మస్‌ఫూఫహ్.** — ఔర్ కతార్ మెఁ లగాయె హువె నరమ్ తకియె.

وَزَرَابِيُّ مَبْثُوثَةٌ ۝١٦

16. **వ జరాబియ్యు మబ్‌సూసహ్.** — ఔర్ బిఛె హువె కాలీన్!

أَفَلَا يَنظُرُونَ إِلَى الْإِبِلِ كَيْفَ خُلِقَتْ ۝١٧

17. **అఫలా యన్ఁజురూన ఇలల్ ఇబిలి కైఫ ఖులిక్‌త్.** — తొ క్యా యె లోగ్ ఊఁటోఁ కొ నహీఁ దేఖ్‌తే కె ఉన్హేఁ కైసె పైదా కియా గయా? (2)

(2) అరబ్ కె లోగ్ ఆమ్ తౌర్ సె సెహెరావోఁ మెఁ ఊఁటోఁ పర్ సఫర్ కర్‌తె థె. ఔర్ ఊఁట్ కీ తఖ్లీక్ మెఁ జొ అజీబ్ ఖుసూసియ్యాత్ హైఁ, ఉన్ సె వాకిఫ్ థె. నీజ్ ఊఁటోఁ పర్

సఫర్ కర్తె వక్త్ ఉన్హోఁ ఆస్మాన్, జమీన్ ఔర్ పహాడ్ నజర్ ఆతె థె. అల్లాహ్ తాలా ఫర్మాఁ హేఁ హైఁ కె యె లోగ్ అగర్ అప్నె ఆస్ పాస్ కీ చీజోఁ పర్ హీ గౌర్ కర్లేఁ తొ ఉన్హేఁ పతా చెల్ జాయె కె జిస్ జాత్ నె కాయినాత్ కీ యె హైరత్ అంగేజ్ చీజేఁ పైదా ఫర్మా–యీ హైఁ, ఉసె అప్నీ ఖుదాయీ మెఁ కిసీ షరీక్ కీ జరూరత్ నహీఁ హెూ సక్తీ. నీజ్ యె కె జొ అల్లాహ్ తాలా కాయినాత్ కీ ఇన్ చీజోఁ కొ పైదా కర్నె పర్ కాదిర్ హై, వొ య –కీనన్ ఇస్ బాత్ పర్ భీ కాదిర్ హై కె వొ ఇంసానోఁ కొ మర్నె కె బాద్ దూస్రీ జిందగీ అతా కర్దె, ఔర్ ఉన్ సె ఉన్ కీ ఆమాల్ కా హిసాబ్ లే. కాయినాత్ కా యె అజీమ్ కార్ఖానా అల్లాహ్ తాలా నె యూహీఁ బె మక్సద్ పైదా నహీఁ ఫర్మాయా హై, బల్కె ఉ స్ కా మక్సద్ యహీ హై కె నేక్ లోగోఁ కొ ఉన్కీ నేకీ కా ఇనామ్ దియా జాయె, ఔర్ బద్ కారోఁ కొ ఉన్కీ బద్ కారీ కీ సజా దీ జాయె.

وَإِلَى السَّمَاءِ كَيْفَ رُفِعَتْ ﴿١٨﴾

18. వ ఇలస్ సమాఇ కైఫ రుఫిఅత్. ఔర్ ఆస్మాన్ కొ కె ఉసె కిస్ తరహ్ బులంద్ కియా గయా?

وَإِلَى الْجِبَالِ كَيْفَ نُصِبَتْ ﴿١٩﴾

19. వ ఇలల్ జిబాలి కైఫ నుసిబత్. ఔర్ పహెూడోఁ కొ కె ఉన్హేఁ కిస్ తరహ్ గాడా గయా?

وَإِلَى الْأَرْضِ كَيْفَ سُطِحَتْ ﴿٢٠﴾

20. వ ఇలల్ అర్జి కైఫ సుతిహత్. ఔర్ జమీన్ కొ కె ఉసె కైసె బిఛాయా గయా?

فَذَكِّرْ إِنَّمَا أَنْتَ مُذَكِّرٌ ﴿٢١﴾

21. ఫ జక్కిర్. ఇన్నమా అన్ఁత ముజక్కిర్. (యె పైగంబర్!) తుమ్ నసీహత్ కియె జావొ. తుమ్ తొ బస్ నసీహత్ కర్నె వాలె హెూ.

لَسْتَ عَلَيْهِمْ بِمُصَيْطِرٍ ﴿٢٢﴾

22. లస్త అలైహిమ్ బిముసైతిర్. ఆప్ కొ ఉన్ పర్ జబర్దస్తీ కర్నె కేలియె ముసల్లత్ నహీఁ కియా గయా. (3)

(3) ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కొ కాఫిరోఁ కి హఠ్ ధర్మీ సె జొ తక్లీఫ్ హొతీ థీ, ఉస్ పర్ ఆప్ కొ యె తసల్లీ దీ గయీ హై కె ఆప్ కా ఫరీజా సిర్ఫ్ తబ్లీగ్ క –ర్కె పూరా హొ జాతా హై. ఆప్ పర్ యె జిమ్మెదారీ నహీఁ హై కె ఉన్హేఁ జబర్దస్తీ ము సల్మాన్ బనాయె. ఇస్ మెఁ హర్ ముబల్లిగ్ ఔర్ హక్ కె దాయీ కేలియె భీ యె ఉసూల్ బయాన్ ఫర్మాయా గయా హై కె ఉసె అప్నా తబ్లీగ్ కా ఫరీజా అదా కర్తే రెహొనా చాహి యె. ఔర్ యె న సమఝ్నా చాహియె కె వొ ఉన్ సె జబర్దస్తీ అప్నీ బాత్ మన్వానె కా జిమ్మెదార్ హై.

إِلَّا مَنْ تَوَلّٰى وَكَفَرَ ۝

23. ఇల్లా మన్ఁ తవల్లా వకఫర్. హాఁ మగర్ జొ కోయీ మూ మొడేగా, ఔర్ కుఫ్ర్ ఇఖ్తియార్ కరేగా,

فَيُعَذِّبُهُ اللّٰهُ الْعَذَابَ الْأَكْبَرَ ۝

24. ఫయుఅజ్జిబుహుల్ ల్లాహుల్ అజాబల్ అక్బర్. తొ అల్లాహ్ ఉస్ కొ బడా జబర్దస్త్ అజాబ్ దేగా.

إِنَّ إِلَيْنَا إِيَابَهُمْ ۝

25. ఇన్న ఇలైనా ఇయాబహుమ్. యకీన్ జానో ఉన్ సబ్ కొ హమారె పాస్ హీ లొట్ కర్ ఆనా హై.

ثُمَّ إِنَّ عَلَيْنَا حِسَابَهُمْ ۝

26. సుమ్మ ఇన్న అలైనా హిసాబహుమ్. ఫిర్ యకీనన్ ఉన్ కా హిసాబ్ లేనా హమారె జిమ్మె హై.

ఇబ్నె మసూద్ గారి నివేదిక ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గా–రు ఇలా సెలవిచ్చారు, “ఆవు పాలు వాడు. ఎందుకంటే అది అన్ని రకాల చెట్టు చే–మలను తింటుంది. (అందుకే) దాని పాలలో అన్ని ఆరోగ్యాలకు మందుగా కూడా పని చేస్తుంది. (ముస్తద్రక్: 8224)

దర్సె హదీస్

ముఫ్తీ ముహమ్మద్ షాయేబుల్లాహ్ ఖాన్ మిఫ్తాహీ

నేక్ లోగోఁ సే మహ్రూమీ కా నుక్సాన్

తర్జమా: నేక్ లోగ్ ఎకే బాద్ దీగరే రుఖ్సత్ హోతే జాయేంగే, జైసా కే ఛటా–యీ కే బాద్ రద్దీ జౌ యా ఖజూరేఁ బాకీ రెహ్‌జాతీ హైఁ. ఐసే నాకారా లోగ్ రెహ్ జాయేంగే కే అల్లాహ్ తఆలా ఉన్కీ కోయీ పర్వా నహీ కరేగా.

